

చిన్నగనాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం....

- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి.....

సంగారెడ్డి మెదక్

శుక్రవారం 13 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:09

జిల్లాలోఎల్ నినోగ్రామసభలు సమర్థవంతంగా నిర్వహించాలి

- కరువు అవగాహనతో పాటు ఇందిరమ్మఇండ్లు - జలసిరి కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

- ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు విస్తృతంగా పని కల్పించాలి.- గ్రామ సభలు నిర్వహణలో సంబంధిత అధికారుల సమన్వయం అవసరం- అదనపు కలెక్టర్ నగేష్

నవంబర్ 12 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

జిల్లాలో ఎల్ నినో గ్రామసభలుసమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను, ఎంపీడీవోలనుఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ, మిషన్ భగీరథ,ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో కలిసి ఎంపీడీవోలతో ఎల్ నినోగ్రామసభలు,ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, జలసిరి పనులు, అంగన్వాడి బిల్డింగ్స్ నిర్మాణం, తదితర అంశాలపై గూగుల్ మీట్ నిర్వహించారు.

వివరాలు 2లో



భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం....

- జిల్లావ్యాప్తంగా జనజాతీయ గౌరవ దివస్ కార్యక్రమాలు....



కొల్చారం,నవంబర్ 12(ప్రజా జ్యోతి)

ఈ నెల 15న నిర్వహించనున్న జనజాతీయ గౌరవ దివస్ సందర్భంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను మెదక్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు బీజేపీ మెదక్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు లావడియా రాములు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి తండా, గ్రామం, పట్టణం, మండల కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఎస్టీ మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై గిరిజన దినోత్సవ వేడుకలు, భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

వివరాలు 2లో

జలశ్రీ పథకంపై అవగాహన సదస్సు

- నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

రాయికోడ్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జలశ్రీ పథకంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధి హామీ సహాయ సంచాలకులు (ఏపిడి) బాలరాజ్ హాజరై పథకం అమలు విధానాలు, లక్ష్యాలను సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు వివరించారు. నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని, పథకం కింద చేపట్టే పనులను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.ఎం. షరీఫ్, ఎంపీవో సంతోష్ కుమార్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలోఎల్ నినోగ్రామసభలు సమర్థవంతంగా నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి

ముందుగా ఎల్ నినో గ్రామసభల నిర్వహణ తీరుపై వివిధ మండలాల ఎంపీడీవోల వారిగారివ్యూనిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్ నినో గ్రామసభలు క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.జలసిరి పనులకు సంబంధించి కొన్ని మండలాల్లో కొత్త





పనుల ప్రారంభం, గ్రౌండింగ్, పూర్తిలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మంజూరైన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కమ్యూనిటీ సోకేపిట్స్ నిర్మాణంలో కూడా పురోగతి పెంచాలన్నారు. . వచ్చే వారం నాటికి నిర్దేశించిన లక్ష్యాలకు , మంజూరైన పనులన్నీ ప్రారంభించి పురోగతి సాధించాలని ఆదేశించారు గ్రామసభలు నిర్వహించేటప్పుడు ప్రతి శాఖ యాక్టివిటీ గురించి తప్పనిసరిగా చర్చించాలన్నారు. జిల్లా విద్యాశాఖ తరఫున పాఠశాలల్లో ఎల్ నినో అంశంపై విద్యార్థులతో మాట్లాడించాలన్నారు.ప్రతి మండలం వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, మిషన్ భగీరథ సంపత్ కుమార్, డి ఎల్ పి ఓ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం....

మొదటిపేజీ తరువాయి

భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటాలు, ఆయన త్యాగాలు, గిరిజన హక్కుల కోసం సాగించిన ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించే జయంతి కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, ఎస్టీ మోర్చా నాయకులు, కార్యకర్తలు, గిరిజన సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమార్ నాయక్, పూల్ సింగ్ నాయక్, జిల్లా కార్యదర్శి శివలాల్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రామ్ చందర్ నాయక్, ఎస్టీ మోర్చా జిల్లా నాయకులు రాంసింగ్ నాయక్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిన్నగనాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం....

మొదటిపేజీ తరువాయి

కొల్చారం,నవంబర్ 12(ప్రజా జ్యోతి)

కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సింధు హాస్పిటల్ హైదరాబాద్ శిబిరాన్ని గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో శిబిరం ఏర్పాటు చేసినందుకు సింధు హాస్పిటల్ యజమాన్యాన్ని సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింలు , వార్డు సభ్యులు మంద జగన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ , కరోబార్ బత్తుల సాయిలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



బాల్యాన్ని కాపాడుకుందాం.. బాలల భవిష్యత్తుకు భరోసా కల్పిద్దాం

- బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, సోషల్ మీడియా ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

వెల్దుర్తి (ప్రజాజ్యోతి) నవంబర్ 12:

చిన్నారుల హక్కుల పరిరక్షణ, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించడమే లక్ష్యంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే తీవ్ర పరిణామాలు, బాలలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, దాడులు, వివిధ రకాల దుర్వినియోగాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. చిన్న వయస్సులోనే వివాహాలు చేయడం వల్ల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలను తెలియజేస్తూ, బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ల వినియోగంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అవసరానికి మించి మొబైల్ వినియోగించడం, సోషల్ మీడియాలో అపరిచితులతో పరిచయాలు పెంచుకోవడం, వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలను వివరించారు. ఆన్‌లైన్ మోసాలు, సైబర్ వేధింపుల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు



సూచించారు.అదేవిధంగా పోక్సో చట్టం గురించి వివరిస్తూ, బాలలపై జరిగే లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు చట్టంలో ఉన్న నిబంధనలు, బాలల హక్కులు, ఫిర్యాదు చేసే విధానాలను తెలియజేశారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.ప్రతి చిన్నారి తన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ విద్యపై దృష్టి సారించాలని వక్తలు పిలుపునిచ్చారు. బాల్య



వివాహాల నిర్మూలన, బాలలపై వేధింపులకు అడ్డుకట్ట వేయడం, ప్రతి విద్యార్థికి భద్రమైన వాతావరణం కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా కోఆర్డినేటర్లు సంతోషి, సరిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలకు బీవీఆర్ఐటీ వేదిక..

- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన

- బీవీఆర్ఐటీలో ప్రయోగశాలల సందర్శన



వెల్దుర్తి (ప్రజాజ్యోతి) నవంబర్ 12:

మెదక్ జిల్లా వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8, 9వ తరగతి విద్యార్థులు నర్సాపూర్‌లోని బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ)లో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, సాంకేతిక రంగంలో నూతన ఆలోచనలకు పునాది వేయాలనే లక్ష్యంతో ఈ క్షేత్రస్థాయి పర్యటన, ఐడియా క్రియేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన డైస్ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కార్యాచరణలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు బీవీఆర్ఐటీలోని ఏఐసీటీఈ ఐడియా ల్యాబ్, విష్ణు వెంచర్ ల్యాబ్స్ ఫౌండేషన్ ఇంక్యుబేషన్ సెంటర్లను సందర్శించి అక్కడి ఆధునిక సాంకేతిక సదుపాయాలను పరిశీలించారు.కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, తమ చుట్టూ ఉన్న సమస్యలను



గుర్తించి, వాటికి సరికొత్త పరిష్కారాలను ఎలా రూపొందించవచ్చనే అంశాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించారు. తమ ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు ప్రోటోటైప్ నమూనాలను తయారు చేసే విధానాలను వివరించారు.ఈ సందర్భంగా బీవీఆర్ఐటీ ఏఐసీటీఈ ఐడియా ల్యాబ్ ఇన్‌చార్జి డా. వి. మురళీకృష్ణ డిజైన్ థింకింగ్, సాంకేతిక ఆవిష్కరణలు, ప్రయోగాత్మక విద్యపై విద్యార్థులకు వివరించారు. అనంతరం ఎఐఖీ ఇంక్యుబేషన్ సెంటర్ మేనేజర్ రోహిత్ కొత్త ఆలోచనలను ప్రోత్సహించడం, వాటిని నమూనాలుగా అభివృద్ధి చేయడం, స్టార్టప్‌ల ఏర్పాటులో ఇంక్యుబేషన్ కేంద్రాల ప్రాధాన్యతను తెలియజేశారు.ఈ పర్యటన విద్యార్థులకు సాంకేతిక రంగంపై ఆసక్తిని పెంచడమే కాకుండా, భవిష్యత్తులో తమ ఆలోచనలతో సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలనే స్ఫూర్తిని అందించింది.కార్యక్రమ నిర్వహణలో బీవీఆర్ఐటీ అసోసియేట్ ప్రొఫెసర్లు డా. పి. చంద్రబాబు, డా. కె. శ్రీనివాసరావు సమన్వయ బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కపిల్ చిట్స్‌పై వినియోగదారుడి విజయం

- రూ.35 వేల పరిహారం చెల్లించాలని వినియోగదారుల కమిషన్ ఆదేశం

రాయికోడ్ నవంబర్ 12(ప్రజా జ్యోతి):

కపిల్ చిట్స్ సంస్థపై రాయికోడ్‌కు చెందిన పులిర్గామ రాఘవరెడ్డి చేసిన న్యాయపోరాటంలో ఆయనకు ఊరట లభించింది. మెదక్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ నవంబర్ 11న వెలువరించిన తీర్పులో రూ.82 వేల చిట్టీ చెల్లింపును పూర్తి సెటిల్‌మెంట్‌గా గుర్తించింది. ఇకపై అదనపు బకాయిలు డిమాండ్ చేయకూడదని, 30 రోజుల్లోగా ఎన్ఓసీ జారీ చేసి ప్రామిసరీ నోట్, హామీ పత్రాలను తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. అలాగే మానసిక వేదనకు రూ.25 వేలు, న్యాయ ఖర్చులకు రూ.10 వేలు కలిపి రూ.35 వేలు 45 రోజుల్లో చెల్లించాలని స్పష్టం చేసింది. గడువులోగా చెల్లించకపోతే 9 శాతం వడ్డీ వర్తిస్తుందని పేర్కొంది.



వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ధ్వంసశీ...

నిరసన ర్యాలీ

- ఈ నెల 14న నర్సాపూర్‌లో శాంతియుత నిరసన.. విగ్రహ పునఃప్రతిష్ఠ

నవంబర్ 12 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :


దుండగులు ధ్వంసం చేసిన వీరబ్రహ్మేంద్రస్వామివిగ్రహం

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజక వర్గం చిన్న చింతకుంట గేట్ సమీపంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఈ నెల 9వ తేదీన కలియుగ కాలజ్ఞానాన్ని రచించిన మహాను భావుడు శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనను నిరసిస్తూ ఈ నెల 14వ తేదీ శనివారం నర్సాపూర్‌లో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వ హించనున్నట్లు శ్రీ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం పెద్దలు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి మెదక్ జిల్లాతో పాటు ఉమ్మడి జిల్లాలోని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల పెద్దలు, వివిధ సంఘాల అధ్యక్షులు, యువ నాయకులు, రాష్ట్రస్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని తిరిగి పునఃప్రతిష్ఠించనున్నట్లు వెల్లడించారు. స్వామివారి విగ్రహ ధ్వంసం ఘటనపై నిరసన తెలియజేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల నాయకులు, భక్తులు, కుల పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని శాంతియుత నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని శ్రీ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం నర్సాపూర్ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

చిన్న ఘనపూర్ ప్రైమరీ స్కూల్లో...

- విద్యార్థులకు ఐడి కార్డులు, అందజేసిన ఎంఈఓ ఉమారాణి...

- చదువుతోనే పిల్లలకు మంచి భవిష్యత్తు సర్పంచ్ మధుసూదన్ రెడ్డి.....

కొల్చారం,నవంబర్ 12(ప్రజా జ్యోతి)





కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ ఎం పి పి స్ సీ పాఠ శాలలో గురువారం మండల విద్యాధికారి ఉమా రాణి, గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింలు , ప్రధాన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులందరికీ ఐడీ కార్డు, విద్యార్థులందరికీ ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులందరికీ ఉచిత దుస్తులు పుస్తకాలు పౌష్టికాహారం తో కూడిన మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందిస్తుంది కావున ప్రతి విద్యార్థులు బాగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉపాధ్యాయులు చెప్పినట్టుగా క్రమశిక్షణతో ఉంటూ మండలంలో జరిగే పాఠశాలలో పోటీలలో చిన్న ఘనాపూర్ పాఠశాల ఎప్పుడు ముందుంటుందని అదేవిధంగా ఉండాలని ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని తెరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు పంటల మార్పిడిపై అవగాహన.....

- తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి.....

- నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.....

కొల్చారం,నవంబర్ 12(ప్రజా జ్యోతి)

ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో పంటల మార్పిడి, నీటి సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించేందుకు కొల్చారం మండలంలోని అంసాన్‌పల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న వర్షాకాల పరిస్థితులు, భూగర్భ జలమట్టం తగ్గుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపు చర్యలపై రైతులకు అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి మాట్లాడుతూ భూగర్భ జలమట్టం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, అలసంద, పొద్దుతిరుగుడు, వేరుశనగ వంటి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అనుకూలమైన భూములు, నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టి దీర్ఘకాలిక ఆదాయం పొందే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు రుతుపవనాల రాక, వర్షాల పరిస్థితులు, విత్తనాలు వేసేందుకు అనువైన సమయంపై అవగాహన కల్పించారు. నీటి లభ్యతను బట్టి





ఆకుకూరలు, బెండ, గోరుచిక్కుడు వంటి కూరగాయలు సాగు చేయాలని, డ్రిప్ సౌకర్యం ఉన్న రైతులు టమాటా, మిరప, బీరకాయ, కాకరకాయ, సొరకాయ వంటి పంటలను సాగు చేసుకోవచ్చని వివరించారు.డ్రిప్ ఇరిగేషన్ పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వివరిస్తూ ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, చిన్న, సన్నకారు, బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఏపీఓ మాట్లాడుతూ వి.బి.జి. రామ్ జీ పథకం ద్వారా గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చేపట్టే పనులను వివరించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవడంతో పాటు గ్రామస్థాయిలో కమ్యూనిటీ సోక్‌పిట్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలి

- గ్రామ సభలో సూచించిన సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్

- పాల్గొన్న డి ఎల్ పి ఓ సురేష్ బాబు, ఎంపీడీవో శ్రీనివాస్

కెడిపల్లి నవంబర్ 12 ప్రజా జ్యోతి :

మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ఫోరం ఉపా ధ్యక్షుడు, కెడిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రోజు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో రాబోవు రోజులలో





నీటి తీవ్రత అధికంగా ఉంటుందని దానిని అధిగమించడానికి ప్రతి ఇంటింటికి ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని,అదేవిధంగా నల్లా నీటిని కానీ, సింగిల్ ఫేస్ బోర్ నీటిని కానీ,వృధా పోనివ్వకుండా కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని సూచించారు. అదేవిధంగా రైతులందరూ కూడా వరి పంట కాకుండా ఇతర ఆరుతడి పంటలు వేసుకోవాలని, వరి వేసి నష్టపోకూడదని సూచించారు. సభను ఉద్దేశించి డి ఎల్ పి ఓ సురేష్ బాబు మాట్లాడుతూ నల్లాల వద్ద కానీ, సింగిల్ ఫేస్ బోర్ వద్ద కానీ మోటారు సైకిళ్ళు కడగడం, ట్రాక్టర్లు కడగడం లాంటివి చేయకూడదని తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులందరూ కూడా ఆరుతడి పంటలనే వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు రెడ్డి మాధవి మహేశ్, గౌడిచర్ల ప్రశాంత్, లక్ష్మీ శరత్ కుమార్, రాజీవ్ రెడ్డి, దేవేందర్, మక్బూల్, మాసన్న గారి హరీష్, మంగళపర్తి సందీప్ కుమార్, బొంతమ్మ సంగప్ప, రమేష్, వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్, ఎంపీ ఓ రామారావు, ఏపీవో పుణ్యదాస్, పంచాయతీ కార్యదర్శి నగేష్ కుమార్, కారోబార్ ఎల్లం, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, నాయకులు సత్యనారాయణ గౌడ్, పుండరీకం గౌడ్, నాసిర్ ఖాన్ మరియు రైతులు గొల్ల బండప్ప, రెడ్డి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్

వినూత్న కార్యక్రమం

- మహిళల ఇళ్ల వద్దకే వెళ్లి రూపే (రూపాయి)

ఏటీఎం కార్డుల పంపిణీ

జహీరాబాద్ నవంబర్ 12(ప్రజా జ్యోతి న్యూస్)

డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ప్రోత్సహించడమే లక్ష్యంగా కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ జహీరాబాద్ బ్రాంచ్ ఒక విశేష మైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు బ్యాంకింగ్ సేవలను మరింత సులభతరం చేసేందుకు అధికారులు నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి రూపే (రూపాయి) ఏటీఎం డెబిట్ కార్డులను అందజేశారు. మహిళలు బ్యాంకుకు వచ్చే అవసరం లేకుండా, వారి ఇళ్ల వద్దకే వెళ్లి స్వయంగా బ్రాంచ్ మేనేజర్ చేతుల మీదుగా ఈ కార్డులను పంపిణీ చేయడం విశేషం. మహిళల్లో డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంచడానికి, ఏటీఎం కార్డుల ద్వారా నగదు ఉపసంహరణ. ఆన్‌లైన్ పేమెంట్స్ సులభంగా చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా బ్యాంక్ ప్రతినిధులు తెలిపారు.

సైబర్ భద్రతపై అవగాహన.

కార్డులను అందజేసే సమయంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి



మహిళలకు డిజిటల్ సేవలపై కీలక సూచనలు చేశారు. ఏటీఎం కార్డుల వినియోగం, పిన్ (ర్×చీ) నంబర్ భద్రతగా ఉంచుకోవడం, మరియు ప్రస్తుత రోజుల్లో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన లబ్ధి దారులకు క్షుణ్ణంగా వివరించారు. బ్యాంక్ సిబ్బంది తీసుకున్న ఈ చొరవపై స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ

ఐడి కార్డులు అందజేసిన ఎంఈఓ ఉమారాణి

చదువుతోనే పిల్లలకు మంచి భవిష్యత్తు

సర్పంచ్ మధుసూదన్ రెడ్డి వెల్లడి

కొల్చారం,నవంబర్ 12(ప్రజా జ్యోతి):

కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ ఎం పి పి స్ సీ పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి ఉమా రాణి, గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింలు , ప్రధాన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులందరికీ ఐడీ కార్డు, విద్యార్థులందరికి ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులందరికీ ఉచిత దుస్తులు పుస్తకాలు పౌష్టికాహారం తో కూడిన మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందిస్తుంది కావున ప్రతి విద్యార్థులు బాగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉపాధ్యాయులు చెప్పినట్టుగా క్రమశిక్షణతో ఉంటూ మండలంలో జరిగే పాఠశాలలో పోటీలలో చిన్న ఘనాపూర్ పాఠశాల ఎప్పుడు ముందుంటుందని అదేవిధంగా ఉండాలని ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని తెరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పత్తి చోరీలకు పాల్పడితే కఠిన చర్యలు

రాయికోడ్ నవంబర్ 12(ప్రజా జ్యోతి):

పత్తి సీజన్ నేపథ్యంలో మండలంలోని రైతులు తమ పంటకు తగిన భద్రత కల్పించుకోవాలని ఎస్‌హెచ్‌ఓ చైతన్య కిరణ్ సూచించారు. పొలాల్లో నిల్వ ఉంచిన పత్తి,పత్తి బస్తాల చోరీలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పత్తి చోరీలకు పాల్పడినా,చోరీ పత్తిని కొనుగోలు చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గొర్రెకల్.సర్పంచ్ లింగారెడ్డిగారికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా జ్యోతి నవంబర్ 12

సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ కాంగ్రెస్ సర్పంచ్ .గొర్రెకల్ విలేజ్ సర్పంచ్ లింగారెడ్డికి వట్టిపల్లిసర్పంచ్ రవీందర్ మంచిర్యాల తండా సర్పంచ్ శాలువాతో సుపరిచితులే. ఆత్మీయ మిత్రులు, శ్రేయోభి లాషులు, మార్గదర్శకులు, తనదైన శైలిలో అందరి మన్ననలు పొందుతూ, చిరునవ్వుతో పలుకరిస్తూ ఉండే స్వభావం గలవారు. కృష్ణ గౌడ్ చంద్రన్న నాగరాజు బాబు మల్లన్న సేవాలాల్ బక్కన్న ఇటువంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాం మీకు రెట్టింపు ఆనందాన్ని ఇవ్వాలని, జీవితంలో రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.



కొనాయపల్లి దళితుల 48 గంటల నిరాహార దీక్షకు దిగివచ్చిన అధికారులు

- 2 గంటల పాటు అడిషనల్ కలెక్టర్, మెదక్ డి ఎస్ పి సమక్షంలోచర్చలు...

- అధికారుల నిర్ధిష్ట హామీతో రాత్రి దీక్షల విరమణ

- 15 రోజుల్లో కేసులోని సెక్షన్స్ మార్చి నిందితులను అరెస్ట్ చేస్తాం.. అధికారుల హామీ

- హామీ అమలు చేయకుంటే ప్రజా భవన్, డి జి పి కార్యాలయంకు పాదయాత్ర

నవంబర్ 12 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోనికొనాయపల్లి గ్రామదళితులపై దాడి చేసిన గ్రామ సర్పంచ్ మన్నే కళ్యాణ్ ను అరెస్ట్ చేయాలని, జిల్లాలో దళితులపై దాడులు చేసిన వారీని అరెస్ట్ చెసి కఠినంగా శిక్షించాలని దళితులపై దాడుల వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల ముందు నవంబర్ 11 నాడు ప్రారంభమైన 48 గంటల నిరాహార దీక్షల సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్, మెదక్ డి ఎస్ పి ప్రసన్న కుమార్ ల సమక్షంలో నిన్న రాత్రి అడిషనల్ కలెక్టర్ ఛాంబర్లో రెండు గంటలకు పాటు చర్చలు జరిగాయి. దళితులు అధికారుల ముందు పెట్టిన డిమాండ్స్ పై విస్తృతంగా చర్చలు జరిగాయి. అడిషనల్ కలెక్టర్, డి.ఎస్.పి ఇచ్చిన నిర్ధిష్ట హామీతో నిరాహార దీక్షలను విరమించడం జరిగింది.దీక్ష శిభీరానికి డి.ఎస్.పి వచ్చి చర్చల వివరాలను వివరించి దీక్షలను విరమింప చేశారు.న్యాయం కోసం కొనాయపల్లి దళితులు చేస్తున్న పోరాటానికి జిల్లా అధికార యంత్రాంగం దిగిరాక తప్పలేదు.ఈ సందర్భంగా కె.వి.పి.ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య, డి బి ఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, ఎం సి ఎఫ్ జిల్లా అధ్యక్షులు జెల్ల సుధాకర్, ఏ ఐ ఏ డబ్ల్యూ యు జిల్లా కార్యదర్శి కె మల్లేశం మాట్లాడుతూలి జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టెందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తే దళితులపై దాడులు ఆగుతాయాని తెలిపారు. బతుకమ్మ, దసరా ఉత్సవాల్లో దళితులు పాల్గొంటే ఓర్వలేని అగ్రకులాలకు చెందిన వారు దాడులు చేస్తున్నారని, అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన లేకపోవడం మూలంగానే జిల్లాలో దళితులపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు.చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించి నిందితులను కాపాడేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారని, పోలీసుల నిర్లక్ష్యం



వలన దళితులకు అన్యాయం జరుగు తుందన్నారు.జిల్లాలో దాడుల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొనాయపల్లి దళితులను కేసులో రాజీకి రావాలని మనోహరాబాద్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు విట్టల్ రెడ్డి దళితులపై ఒత్తిడి చేస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని, దళితులపై దాడిలో ప్రధాన సూత్రదారి విట్టల్ రెడ్డినే అని అన్నారు. దళితులపై దాడి ఘటనలో విట్టల్ రెడ్డి పాత్రపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.విట్టల్ రెడ్డి పేరు ఎఫ్ఐఆర్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఐక్యంగా ఉన్న దళితుల మధ్య అనైక్యత తేవడానికి విట్టల్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని అన్నారు.దాడులకు పాల్పడిన సర్పంచ్ వారీ అనుచరులను అరెస్ట్ చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం 15 రోజుల్లో నిందితులను అరెస్ట్ చేయకుంటే కొనాయపల్లి నుండి ప్రజాభవన్, డి జి పి కార్యాలయాల వరకు పాదయాత్ర నిర్వహిస్తామని హెచ్చరించారు.

15 రోజుల్లో నిందితుల అరెస్ట్ కు చర్యలు తీసుకుంటాం:

అడిషనల్ కలెక్టర్, డి.ఎస్.పి హామీలి దళితులతో జరిగిన చర్చల సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్, మెదక్ డి ఎస్ పి



ప్రసన్నకుమార్ మాట్లాడుతూ కొనాయపల్లి దాడి ఘటనలో లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నామని, గాయల తీవ్రత, దాడి తీవ్రకు అనుగుణంగా కేసుల్లో మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు. 15 రోజుల్లో నిర్ధిష్టమైన చర్యలు తీసుకుని అరెస్ట్ కు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కొనాయపల్లి గ్రామాన్ని తుప్రాన్ ఆర్ డి ఓ, డి.ఎస్.పి సందర్శించి సమగ్ర రిపోర్ట్ తయారు చేస్తారని, దళితులపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టమని హామీ ఇచ్చారు. మొదటి దఫాగా తుప్రాన్ ఆర్ డి ఓ, డి ఎస్ పి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో కూడా దాడులపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమీక్షా చేస్తామని హామీ ఇచ్చారు.దళితులపై దాడి చేయడం, కులవివక్షత పాటించడం చట్ట రీత్యా నేరమాని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె నిరంజన్ దాసు, జిల్లా కమిటీ సభ్యులు కె నాగరాజు, డి బి ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సంజీవ్, తుప్రాన్ డివిజన్ అధ్యక్షులు పంచమి చంద్రం, గ్రామస్తులు రావెల్లి అర్జున్, రావెల్లి నిరంజన్ దాసు, రావెల్లి ప్రవీణ్, రావెల్లి గురుదాసు, రావేళ్ళు జస్వంత్ రావెల్లి శ్రావణి, రావెల్లి అండాలు, రవెల్లి సత్యమ్మ,లలిత తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబెట్టవద్దు.. ప్రమాదాలకు కారణం కావద్దు

రైతులు తమ పంటతో పాటు

ఇతరుల ప్రాణాల భద్రతను కాపాడాలి

కల్హేర్, నవంబర్ 12, ప్రజాజ్యోతి:



రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం ప్రమాదకరమని సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ రైతులకు సూచించింది. పంటను ఆరబెట్టుకునే క్రమంలో రహదారులను వినియోగించడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.రోడ్లపై ధాన్యం పోయడం, ధాన్యం చుట్టూ రాళ్లు పెట్టడం, నల్లటి కవర్లు కప్పడం వల్ల వాహనదారులకు అవి సరిగా కనిపించక ప్రమాదాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని పోలీసులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.రైతులు ధాన్యాన్ని రహదారులపై కాకుండా తమ వ్యవసాయ క్షేత్రాల ప్రాంగణాలు, ఖాళీ స్థలాలు, ఇతర సురక్షిత ప్రదేశాల్లో ఆరబెట్టుకోవాలని సూచించారు. రాకపోకలకు అంతరాయం కలిగించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.చిన్న నిర్లక్ష్యం మరో కుటుంబంలో తీరని విషాదాన్ని నింపే అవకాశం ఉందని, రైతులు తమ పంట భద్రతతో పాటు ఇతరుల ప్రాణాల భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖకు సహకరించాలని కోరింది.

మార్కెట్ కమిటీ పీఠం..

స్థానిక నాయకత్వానికి పట్టం కడతారా?

జోగిపేట రాజకీయాల్లో ప్రవీణ్ కుమార్ పేరు చుట్టూ చర్చ

బీసీ వర్గానికి అవకాశం కల్పించాలంటున్న స్థానిక నేతలు.. మంత్రి నిర్ణయంపై ఉత్కంఠ





ఎన్నికైన పట్లోళ్ల రేఖా--ప్రవీణ్ కుమార్ దంపతులకు స్థానిక రాజకీయాల్లో మంచి పరిచయాలు ఉన్నాయి. గత మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించడం ప్రవీణ్ కుమార్‌కు ఉన్న ప్రజాదరణకు నిదర్శనంగా పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజల్లో కనిపించే నాయకుడిగా కాకుండా, వార్డులో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరించడం ఆయనకు కలిసివచ్చే అంశంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న స్థానిక నాయకుడికి మార్కెట్ కమిటీ బాధ్యతలు అప్పగించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ జనరల్ కేటగిరీకి కేటాయించడంతో ఆశావహుల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. బీసీ వర్గానికి చెందిన పట్లోళ్ల ప్రవీణ్ కుమార్‌కు అవకాశం కల్పిస్తే సామాజిక ప్రాతినిధ్యంతో పాటు జోగిపేట పట్టణ కాంగ్రెస్ నాయకత్వానికి కూడా ప్రాధాన్యత ఇచ్చినట్లవుతుందని స్థానికులు అంటున్నారు. పట్టణ స్థాయిలో పార్టీకి అండగా ఉన్న నాయకుడికి నామినేటెడ్ పదవి దక్కితే భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి దోహదపడుతుందనే అభిప్రాయం వినిపిస్తోంది.





ఉన్న కేడర్‌ను సమన్వయం చేయగల నాయకుడిగా ప్రవీణ్ కుమార్ పేరును స్థానిక శ్రేణులు ముందుకు తెస్తున్నాయి.

అందోల్, నవంబర్ 12, (ప్రజాజ్యోతి):

నామినేటెడ్ పదవుల భర్తీలో సామాజిక సమీకరణాలకే కాదు.. స్థానికంగా నాయకుడికి ఉన్న ప్రజాదరణ, రాజకీయ బలానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలనే చర్చ ఇప్పుడు జోగిపేట కాంగ్రెస్‌లో ఆసక్తికరంగా మారింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎవరికి కట్టబెడతారన్న అంశం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారగా, అందరి దృష్టి పట్లోళ్ల ప్రవీణ్ కుమార్ వైపు మళ్లుతోంది. పట్టణ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆయనకు అవకాశం కల్పించాలని స్థానిక నాయకులు, యువత, పట్టణ ప్రముఖుల నుంచి డిమాండ్ వినిపిస్తోంది.

ప్రజాబలమే ప్రధాన అర్హతగా..

జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ తరపున రెండుసార్లు కౌన్సిలర్‌గా

పట్టణానికి ప్రాతినిధ్యం దక్కేనా?

మార్కెట్ కమిటీ పరిధిలో అందోలు, టేక్మాల్, చౌటకూర్, పుల్కల్, హత్నూర మండలాలు ఉండటంతో ఆయా ప్రాంతాల నుంచి పలువురు నాయకులు చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. ఐదు మండలాల మధ్య సామాజిక, రాజకీయ సమతుల్యతను పాటించడం అధిష్ఠానానికి కీలకంగా మారింది. ఈ క్రమంలో జోగిపేట పట్టణానికి ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ కూడా తెరపైకి వస్తోంది. పట్టణంలో పార్టీకి

మంత్రి నిర్ణయమే కీలకం

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సన్నిహితుడిగా ఉన్న పట్లోళ్ల ప్రవీణ్ కుమార్‌కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కుతుందా? ఐదు మండలాల ఆశావహుల్లో ఎవరికి అవకాశం కల్పిస్తారు? స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తారా? సామాజిక సమీకరణాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటారా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తున్నాయి. స్థానికంగా తనకు ఉన్న ప్రజాబలం, పార్టీతో కొనసాగుతున్న అనుబంధం, బీసీ సామాజిక నేపథ్యం ప్రవీణ్ కుమార్‌కు అనుకూల అంశాలుగా కనిపిస్తున్నాయి. అయితే తుది ఎంపికపై మంత్రి దామోదర రాజనర్సింహ తీసుకునే నిర్ణయమే కీలకం కానుంది. జోగిపేట మార్కెట్ కమిటీ పీఠం స్థానిక నాయకుడికి దక్కుతుందా? ప్రవీణ్ కుమార్ ఆశలు నెరవేరుతాయా? అన్నది ఇప్పుడు రాజకీయంగా ఆసక్తిని రేపుతోంది.

సాయిలు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ కోడి గంగారం



కల్హేర్, నవంబర్ 12, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండలానికి చెందిన బి. సాయిలు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ .కుమార్తె వివాహ వేడుకకు కల్హేర్ గ్రామ సర్పంచ్ కోడి గంగారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూరుగుల పోచయ్య, స్థానిక యువ నాయకులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొని నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

తాగునీటి సంక్షోభం ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

- ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం

- పరిశ్రమలకు నీటి సరఫరా నిలిపివేసి ప్రజల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

జహీరాబాద్ , నవంబర్ 12(ప్రజా జ్యోతి న్యూస్)

నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో తీవ్ర తాగునీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని జహీరాబాద్ కు రోజుకు సుమారు 40 ఎంఎల్డీ (ఎం ఎల్ డి)(4 కోట్ల లీటర్లు)తాగు నీరు అవసరం ప్రస్తుతం బుసిరెడ్డి పల్లి, రాఘవాపూర్, పాంపాడ్ ప్రాంతాల నుంచి సింగూరు జలాశయం ఆధారంగా నీటి సరఫరా జరుగుతోంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో మరో 15--20 రోజుల్లో ఈ నీటి సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉందని, ఆ తర్వాత భూగర్భ జలాలపైనే ప్రధానంగా ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవడం ఒక కారణమైతే, సింగూరు జలాశయంలోని నీటిని ముందస్తు ప్రణాళిక లేకుండా ఖాళీ చేయడం,గోదావరి జలాలను సకాలంలో ఎత్తి పోసుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శన మన్నారు దాదాపు 850 టీఎంసీల గోదావరి జలాలు దిగువకు వృథాగా వెళ్లిపో యాయని, వాటిని సద్వినియోగం చేసుకోవ డంలో ప్రభుత్వం విఫల మైందని ఆరోపించారు. జహీరాబాద్ లోని అలానా, హాట్సన్ తదితర ప్రధాన పరిశ్రమలకు రోజుకు సుమారు 3 ఎంఎల్డీ నీటిని వినియో గిస్తున్నట్లు అంచనా. ప్రజలకు తాగునీటి కొరత ఏర్పడే పరిస్థితుల్లో పరిశ్ర మలకు నీటి సరఫరాను తక్షణమే నిలిపి వేయాలి.ఆ పరిశ్రమలు వినియోగిస్తున్న బోర్లపై సమగ్ర విచారణ జరిపి,అవసరమైతే చట్టప్రకారం వాటిని స్వాధీనం చేసుకుని ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగించాలి. అలానా, హాట్సన్ తదితర పరిశ్ర మలకు తాగునీటి వనరుల నుంచి నీటి సరఫరాను నిలిపివేసి, వాటి భూగర్భ జల వినియోగంపై విచారణ జరపాలి. ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. పరిశ్రమల ప్రయోజనాల కంటే ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, తాగునీటి అవసరాలకే ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.నీరు సమృద్ధిగా ఉన్న బోర్లను గుర్తించి



యుద్ధ ప్రాతిపదికన ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని చర్యలు చేపట్టకపోతే జహీరాబాద్ ప్రజలు తీవ్ర తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ చంద్రా రెడ్డి, శివకుమార్, యం.డి. సలీమ్, కీరు లు పాల్గొన్నారు.

మహిళలు, బాలికల భద్రతకు 'షీ బాక్స్'లు..

మహిళలు, బాలికలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేసేందుకు జిల్లాలో 200 షీ బాక్స్‌ల ఏర్పాటు..

ప్రతి శనివారం తప్పనిసరిగా షీ బాక్స్‌లను తెరిచి ఫిర్యాదులను సేకరించాలి..

ఫిర్యాదులు, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచాలి - జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్..





సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

మహిళలు, బాలికల భద్రతకు మరింత భరోసా కల్పించడంతో పాటు, వారు ఎదుర్కొంటున్న వేధింపులు, ఇతర సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చేందుకు సంగారెడ్డి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో షీ బాక్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలలు, మహిళా



వసతి గృహాలు, బస్టాండ్లు, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో మొత్తం 200 షీ బాక్స్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయం, సంకోచం లేకుండా తమ ఫిర్యాదులను అందించేందుకు వీలుగా, సీసీ కెమెరాల నిఘా లేని, పురుషుల రాకపోకలు తక్కువగా ఉండే గోప్యత కలిగిన ప్రదేశాల్లో వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన షీ బాక్స్‌ల నిర్వహణ బాధ్యతను మహిళా పోలీసు అధికారికి అప్పగించనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం తప్పనిసరిగా షీ బాక్స్‌లను తెరిచి ఫిర్యాదులను సేకరించి, అదే రోజు సాయంత్రంలోగా షీ టీమ్స్ ఇన్‌చార్జి, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్‌కు అందజేయాలని ఆదేశించారు.అందిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేక గుర్తింపు సంఖ్యతో రిజిస్టర్‌లో నమోదు చేసి, షీ టీమ్స్ ఎస్ఐ ద్వారా సంబంధిత షీ టీమ్స్ సిబ్బందికి కేటాయించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుపై వారం రోజుల్లోగా విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫిర్యాదుదారులు తమ సంప్రదింపు వివరాలు



అందించినట్లయితే, వారి వివరాలను గోప్యంగా ఉంచుతూ వారిని సంప్రదించి, సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు.అదేవిధంగా పాఠశాలలు, కళాశాలల్లో షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, షీ బాక్స్‌ల వినియోగం, వాటి ద్వారా ఫిర్యాదు చేసే విధానంపై మహిళలు, బాలికలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ బాక్స్‌ల ద్వారా ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, వెంటపడటం, సైబర్ వేధింపులు, గృహహింస తదితర సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని తెలియజేయాలని అన్నారు.షీ బాక్స్ ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన వివరాలు:ఫోన్: 8712656772×అర్ఘస్త్రత్తీఎ: ఏంప్టవ్ఖమఎంయిఅస్త్రుతీవఎఎఎషీ బాక్స్‌ల ఏర్పాటు ప్రధాన ఉద్దేశం ప్రతి మహిళ, బాలిక తన సమస్యను ఎలాంటి భయం లేకుండా పోలీసుల దృష్టికి తీసుకువచ్చి, న్యాయం పొందగలమనే నమ్మకాన్ని కల్పించడమేనని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

46 మందికి ఉద్యోగాలు
ఉద్యోగ మేళాకు 173 మంది అభ్యర్థుల హాజరు

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

జిల్లా ఉపాధి కల్పన, శిక్షణ శాఖ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు వివిధ విద్యార్హతలు కలిగిన 173 మంది అభ్యర్థులు హాజరయ్యారు.సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఈ ఉద్యోగ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంస్థల్లో ఉద్యోగాల కోసం 46 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు.

సంస్థల వారీగా ఎంపికైన

అభ్యర్థుల వివరాలు:


GOVERNMENT OF TELANGANA
DEPARTMENT OF EMPLOYMENT & TRAINING
DISTRICT EMPLOYMENT EXCHANGE OFFICE, SANGAREDDY DISTRICT

PRESS RELEASE

JOB MELA DRAWS 173 CANDIDATES; 46 SELECTED

1. ఫాక్స్‌కాన్ -- 35 మంది2. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ -- 3 మంది3. నెక్ట్ క్లిక్ -- 3 మంది4. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ -- 5 మంది.నిరుద్యోగ యువత, ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు రానున్న ఉద్యోగ మేళాలు, ఉద్యోగ అవకాశాల వివరాలను తెలుసుకునేందుకు డిఈఈ సంగారెడ్డి ఇన్‌స్టాగ్రామ్ ఛానల్‌ను అనుసరించాలని జిల్లా ఉపాధి అధికారి రవికిరణ్ రెడ్డి సూచించారు.





మహిళల ఆర్థిక అభివృద్ధికి ' లక్పతి దీదీ' కార్యక్రమం దోహదం
– మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సీసీలు,
వీవోఏలకు రెండురోజుల శిక్షణ.ఏ పి ఎం వంశీకృష్ణ







కల్హేర్, నవంబర్ 12: ప్రజాజ్యోతి

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి, కుటుంబ ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'లక్పతి దీదీ' కార్యక్రమంపై కల్హేర్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కల్హేర్, కంగ్టి, సిర్గాపూర్ మండలాలకు చెందిన కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సీసీలు), గ్రామ సంఘాల సహాయకులు (వీవోఏలు) కోసం ఏర్పాటు చేసిన రెండురోజుల శిక్షణలో భాగంగా గురువారం లక్పతి దీదీ కార్యక్రమంపై ప్రత్యేక అవగాహన కల్పించారు.జిల్లా నుంచి వచ్చిన శిక్షకులు (టీఓటీలు) నిరంజన్, వసంత శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా లక్పతి దీదీ పథకం ప్రధాన లక్ష్యాలు, మహిళా సంఘాల సభ్యులకు కల్పించే ఉపాధి అవకాశాలు, ఆదాయ వనరుల అభివృద్ధి, స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంపొందించుకునే మార్గాలపై వివరించారు. మహిళలు కేవలం పొదుపు సంఘాలకే పరిమితం కాకుండా ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలని, వివిధ జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టి స్థిరమైన ఆదాయాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. ప్రతి మహిళా సంఘం సభ్యురాలు సంవత్సరానికి లక్ష రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ స్థిరమైన కుటుంబ ఆదాయాన్ని సంపాదించే స్థాయికి చేరుకోవడమే లక్పతి దీదీ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని శిక్షకులు వివరించారు. ఇందుకోసం మహిళలు తమకు అనుకూలమైన ఉపాధి రంగాలను గుర్తించి, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పశుపోషణ, చిన్నతరహా వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు తదితర రంగాల్లో మహిళలు రాణించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల ద్వారా అనేక కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని, ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో సీసీలు, వీవోఏల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామస్థాయిలో మహిళా సంఘాల సభ్యులకు వివరించి, అర్హులైన మహిళలను గుర్తించి లక్పతి దీదీ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంలు వంశీకృష్ణ, సరిత, శ్రీనివాస్, మండల సమాఖ్య ఓబీలు లక్ష్మి, రేణుక, జి. లక్ష్మి, సీసీలు, వీవోఏలు, శోభన్, అకౌంటెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రతిభకు జలక్రీడల్లో జాతీయ స్థాయి ఆశలు!
రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు కన్సాన్ పల్లి విద్యార్థుల ఎంపిక
ఉమ్మడి జిల్లా పోటీల్లో సత్తా చాటిన ఇద్దరు బాలలు.. శిక్షణ ఇచ్చిన పీఈటీ యాదయ్యకు అభినందనలు

అందోల్, నవంబర్ 12, (ప్రజాజ్యోతి):

ప్రతిభకు పల్లె, పట్టణం అనే తేడా లేదని అందోల్ మండలం కన్సాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిరూపిస్తున్నారు. చదువుతో పాటు క్రీడారంగంలోనూ తమదైన ముద్ర వేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు సత్తాను చాటుతున్నారు. తాజాగా స్విమ్మింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలలో ఆనందోత్సాహాలను నింపింది.ఈ నెల 7న నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) స్విమ్మింగ్ పోటీల్లో అండర్-14 విభాగంలో కన్సాన్ పల్లి పాఠశాలకు చెందిన ఆర్. వినయ్, ఆర్. మదన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పోటీల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రత్యర్థులకు దీటుగా నిలవడంతో రాష్ట్రస్థాయి బరిలోకి అడుగుపెట్టే అవకాశం దక్కించుకున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి సరైన ప్రోత్సాహం, శిక్షణ అందిస్తే వారు ఉన్నత స్థాయికి చేరుకోగలరనే విషయాన్ని ఈ విజయం మరోసారి చాటిచెబుతోంది. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి వారిని పోటీలకు సిద్ధం చేయడంలో పీఈటీ యాదయ్య కృషి అభినందనీయంగా నిలిచింది.విద్యార్థులు సాధించిన విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత రాణి, ఉపాధ్యాయులు శైలజ, వేణుగోపాల్, సరిత, ప్రసన్నకుమారి, శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులతో పాటు పీఈటీ యాదయ్యను అభినందించి రాష్ట్రస్థాయిలోనూ విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ నెల 15వ తేదీ నుంచి ఆదిలాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో వినయ్, మదన్ పాల్గొననున్నారు. జిల్లా స్థాయిలో మొదలైన ఈ విజయ ప్రస్థానం రాష్ట్రస్థాయిలోనూ కొనసాగాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలకు ఈ ఎంపిక తొలి మెట్టుగా నిలవాలని గ్రామస్థులు, ఉపాధ్యాయులు ఆశిస్తున్నారు.

